



ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, గవర్నర్ నజీర్‌లకు అభివాదం చేస్తున్న మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎన్ఎండీ ఫరూక్







ప్రమాణ స్వీకారం చేస్తున్న బీసీ జనార్దన్ రెడ్డి

వరించిన అదృష్టం



ప్రమాణస్వీకారం చేస్తున్న టీజీ భరత్

- ఉమ్మడి జిల్లాకు మూడు మంత్రి పదవులు
- మంత్రులుగా టీజీ భరత్, ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం
- విధేయతకు ఫరూక్ మారుపేరు
- కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన బీసీ
- యంగ్ మినిస్టర్‌గా టీజీ భరత్‌కు చాన్స్
- కర్నూలు, నంద్యాల జిల్లాలపై సీఎం చంద్రబాబు మార్క్

ఫరూక్ విధేయతకు పట్టం.. కష్టకాలంలో పార్టీని ఆదుకున్న బీసీకి అందలం.. యువతను ప్రోత్సహిస్తూ టీజీ భరత్‌కు సువర్ణావకాశం... వెరసి ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి ఏకంగా ముగ్గురికి మంత్రులుగా అవకాశం కల్పించారు సీఎం చంద్రబాబు నాయుడు. గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు మంత్రి పదవులు దక్కడంపై ఇటు పార్టీ వర్గాల్లో.. అటు ప్రజల్లో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రివర్గ కూర్పులో సమన్యాయం పాటించిన సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు సముచిత ప్రాధాన్యం కల్పించారు. చరిత్రలో తిరుగులేని విజయాన్ని కట్టపెట్టిన కర్నూలు, నంద్యాల జిల్లాలపై చంద్రబాబు తనదైన మార్క్ చూపించారు. బుధవారం కృష్ణా జిల్లా కేసరపల్లిలో జరిగిన మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో సీఎంగా చంద్రబాబుతో పాటు రాష్ట్ర మంత్రులుగా బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండీ ఫరూక్, కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్ ప్రమాణ స్వీకారం చేశారు.

నంద్యాల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి):

నవ్యాంధ్ర మూడో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పట్టాభిషేకం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా, మాజీ రాష్ట్రపతి వెంకయ్యనాయుడు సహా విదేశ ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరు కాగా.. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు హర్షధ్వానాల మధ్య రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చంద్రబాబు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కేసరపల్లి కేంద్రంగా సాగిన పట్టాభిషేక మహోత్సవం వైభవంగా జరిగింది. మంత్రి వర్గంలో ఉమ్మడి జిల్లాలో ముగ్గురికి మంత్రి పదవులు వరించాయి. కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్, నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండీ ఫరూక్, బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో టీజీ భరత్ యువకుడు. చంద్రబాబు కేబినెట్‌లో వీరికి కీలక శాఖలు దక్కే అవకాశం ఉంది. జిల్లాలో జరిగిన ఎన్నికల్లో టీడీపీ కూటమి రెండు పార్లమెంటు, 12 అసెంబ్లీ స్థానాల్లో అఖండ విజయాన్ని అందుకుని చరిత్ర సృష్టించింది. చంద్రబాబు తన మంత్రివర్గంలో ముగ్గురికి అవకాశం ఇచ్చి జిల్లాపై తనకున్న మమకారాన్ని మరోసారి చాటుకున్నారు.



టీజీ భరత్ ప్రొఫైల్



- పేరు : టీజీ భరత్
- పుట్టిన తేది : 1976, ఆగస్టు 5
- విద్యార్హత : ఎంబీకే (యుకే)
- స్వగ్రామం : కర్నూలు నగరం
- వృత్తి : పారిశ్రామికవేత్త, రాయలసీమ ఐస్పైంద్ ఐపో లిమిటెడ్ కమిటీకి సీఎండీ
- కుటుంబ నేపథ్యం:
- తల్లిదండ్రులు - టీజీ వెంకటేశ్, టీజీ రాజ్యలక్ష్మి
- భార్య - టీజీ శిల్ప
- సోదరీమణులు - టీజీ జ్యోత్స్న, మౌర్య
- కుమార్తె - టీజీ శ్రీఆర్య
- కుమారుడు - టీజీ విభు

రాజకీయ నేపథ్యం: టీజీవీ గ్రూప్స్ జూనియర్ చైర్మన్‌గా, యువ పారిశ్రామికవేత్తగా, వ్యాపార రంగాల్లో టీజీ భరత్ చురుకైన పాత్ర పోషించారు. తండ్రి టీజీ వెంకటేశ్ వైఎస్సార్, కిరణ్‌కుమార్ రెడ్డి, రోశయ్య కేబినేట్‌లో మంత్రిగా పనిచేశారు. అనంతరం రాజ్యసభ ఎంపీగా కొనసాగారు. తండ్రి టీజీ వెంకటేశ్ రాజకీయ వారసుడిగా 2019లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టిన టీజీ భరత్ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఓటమి చవి చూసిన టీజీ భరత్ ఆ రోజు నుంచే గెలుపు కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఈ ఎన్నికల్లో మళ్లీ టీడీపీ అభ్యర్థిగా కర్నూలు నుంచే పోటీ చేసి విజయం సాధించారు. చంద్రబాబు మంత్రి వర్గంలో స్థానం దక్కించుకున్నారు. కర్నూలు జిల్లా నుంచి ఇప్పటి వరకు మంత్రులుగా పని చేసిన వారిలో అతి చిన్న వయస్కుడు టీజీ భరత్ కావడం కొసమెరుపు. రాజకీయాల్లో రాణిస్తూనే టీజీబీ యూత్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. తమ కంపెనీల తరపున రూ.కోట్లు విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

యువనేత భరత్‌కు సువర్ణావకాశం

సీఎం చంద్రబాబు మంత్రి వర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన టీజీ భరత్ టీడీపీ యువనేత, యువగళం పాదయాత్ర సారధి నారా లోకేశ్‌కు విధేయుడుగా ఉంటున్నారు. చంద్రబాబు కుటుంబానికి ఎంతో దగ్గరయ్యారు. ఆర్యవైశ్య సామాజిక వర్గం కోటాలో మంత్రి పదవి దక్కించుకున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, టీజీవీ గ్రూప్స్ అధినేత, మాజీ రాజ్యసభ ఎంపీ టీజీ వెంకటేశ్ వారసుడిగా 2014లో టీజీ భరత్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. కర్నూలు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆనాడు ఒక్క చాన్స్ అనే గాలిలో స్వల్ప ఓట్లతో ఓటమి చెందారు. అయినా.. కుంగిపోకుండా ఓటమినే విజయానికి మెట్లుగా మలుచుకుని ముందడుగు వేశారు. కార్పొరేట్ ఆఫీసును వదిలి మౌర్యఇన్ హోటల్‌లో ప్రత్యేకంగా రాజకీయ (టీడీపీ) ఆఫీసును ఏర్పాటు చేసి ప్రజలకు 12 గంటలకు పైగా అందుబాటులో ఉంటూ వచ్చారు. రాజకీయ వ్యూహాలు, ఎత్తులకు పైఎత్తులు అమలు చేస్తూ ముందుకు సాగారు. టీడీపీ అధిష్ఠానం ఇచ్చిన కార్యక్రమాలు కాకుండా నియోజకవర్గానికి తాను ప్రత్యేక హామీలు ఇస్తూ ప్రజలతో మమేకమయ్యారు. యువనేత నారా లోకేశ్ పాదయాత్ర, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేపట్టిన సభలను సక్సెస్ చేశారు. ఇక్కడ ఓటమి తప్పదని ముందే గుర్తించిన వైసీపీ తమ అభ్యర్థిగా ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌ను తప్పించి ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ చేత బలవంతంగా రాజీనామా చేయించి బరిలో దింపారు. ఇంతియాజ్ పై భరత్ 18,850 ఓట్ల ఆధిక్యతతో ఘన విజయం సాధించారు. తొలి విజయంతోనే చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.


బీసీ జనార్దన్‌రెడ్డి ప్రొఫైల్



- పేరు : బీసీ జనార్దన్ రెడ్డి
- పుట్టిన తేదీ : 1960 జూలై 5
- స్వస్థలం : బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామం
- తల్లిదండ్రులు : బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మీదేవి
- భార్య : బీసీ ఇందిరమ్మ
- పిల్లలు : బీసీ మనోహర్ రెడ్డి, మనోరమ, శ్రీలక్ష్మి
- విద్యార్హత : బీఏ
- సోదరుల పేర్లు : బీసీ బాలతిమ్మారెడ్డి, బీసీ రాజారెడ్డి, బీసీ రామనాథరెడ్డి

రాజకీయ నేపథ్యం: బనగానపల్లెకు చెందిన బీసీ జనార్దన్‌రెడ్డి మొదట వ్యాపారవేత్త. స్థానిక నేత కాటసాని రామిరెడ్డి ఆగడాలకు చెక్ పెట్టేందుకు 2010లో రాజకీయ రంగప్రవేశం చేశారు. 2011లో టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. 2014 ఎన్నికల్లో బనగానపల్లె టికెట్ దక్కించుకోవటమే కాకుండా, పోటీ చేసిన మొదటిసారే బలమైన ప్రత్యర్థి కాటసాని రామిరెడ్డిపై 17,341 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. ఈ ఎన్నికల్లో నంద్యాల పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే బీసీ కావటం గమనార్హం. ఇక 2019 ఎన్నికల్లో వైసీపీ గాలి వీయడంతో అదే ప్రత్యర్థి కాటసాని రామిరెడ్డి చేతిలో ఓటమి పాలయ్యాడు. గత ఎన్నికల్లో ఓటమికి ప్రతీకారంగా చిరకాల ప్రత్యర్థి కాటసానిపై 25,566 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

ఎన్ఎండీ ఫరూక్ ప్రొఫైల్



- పేరు : ఎన్ఎండీ ఫరూక్
- పుట్టిన తేదీ : 1950 మే 15
- స్వస్థలం : నంద్యాల
- తల్లిదండ్రులు : జైతూన్‌బీ, నశ్యం ఇబ్రహీం సాహెబ్
- భార్య : మహబూబ్ చాంద్
- పిల్లలు : ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె. పర్వేజ్, ఫయాజ్, ఫిరోజ్, ఫాజిల్, ఖలీల్ నవాజ్
- విద్యార్హత : పీయూసీ

రాజకీయ నేపథ్యం: ఎన్ఎండీ (నశ్యం మహమ్మద్) ఫరూక్ టీడీపీ సీనియర్ నేత. పార్టీకి వీర విధేయుడు. టీడీపీ ఆవిర్భావం సమయంలో ఎన్టీఆర్ సమక్షంలో టీడీపీలో చేరిన నాటి నుంచి ఇప్పటి వరకు టీడీపీలోనే కొనసాగుతున్నారు. 1981లో కౌన్సిలర్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పనిచేశారు. 1985 ఎన్నికల్లో తొలిసారిగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టిన ఎన్ఎండీ ఫరూక్‌కు అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కేబినెట్‌లో చక్కర శాఖ మంత్రిగా స్థానం దక్కించుకున్నారు. అనంతరం 1994, 1999 ఎన్నికల్లో గెలిచిన ఫరూక్ శాసన సభ డిప్యూటీ స్పీకర్‌గా, రాష్ట్ర పురపాలక శాఖ, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రిగా పదవులను అలంకరించారు. 2004లో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2014లో నంద్యాల ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. గవర్నర్ కోటాలో 2017లో ఎమ్మెల్సీ పదవి దక్కించుకోవటమే కాకుండా, మండలి చైర్మన్ పదవి చేపట్టారు. ఇక 2018 నవంబర్‌లో మంత్రివర్గ విస్తరణలో ఫరూక్‌కు మరోసారి మంత్రి పదవి చేపట్టి రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టారు. ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిపై 12,333 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ప్రస్తుత మంత్రివర్గ విస్తరణలో సీనియర్ మంత్రిగా అవకాశం దక్కించుకున్నారు.



మంత్రిపదవి అలంకారం కాదు.. బాధ్యత

మంత్రి పదవి దక్కడం చాలా ఆనందంగా ఉంది. మంత్రి పదవి అలంకారం కాదు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలనే ఉద్దేశంతో అధిష్ఠానం మాపై ఉంచిన బాధ్యత. చంద్రబాబు నాయుడు నామీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతా. ఎప్పటికపుడు సమీక్షలు నిర్వహించుకుంటూ తప్పొప్పులకు తావు లేకుండా చూసుకుంటూ ప్రజలకు జవాబుదారీగా ఉంటా. ప్రజల ఆకాంక్ష మేరకు పరిపాలన కొనసాగిస్తా. గత ప్రభుత్వం మాదిరి కక్ష సాధింపు చర్యలు ఉండవు.

- బీసీ జనార్దన్‌రెడ్డి, మంత్రి

ముందుండి నడిపించినందుకు...

బీసీ జనార్దన్‌రెడ్డి.. ప్రస్తుతం ఈ పేరు జిల్లాలో హాట్ టాపిక్. అనుకున్నది సాధించిన నేతగా బనగానపల్లె నియోజకవర్గ ప్రజలే కాకుండా, జిల్లా టీడీపీ అభిమానులు, కార్యకర్తలు బీసీని ఆకాశానికెత్తుతున్నారు. 2014నంద్యాల పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ తరఫున గెలిచింది బీసీ జనార్దన్‌రెడ్డి ఒక్కడే! 2019 ఎన్నికల్లో కూడా బీసీ గెలుస్తాడనే అందరూ అనుకున్నారు. అయితే వైసీపీ గాలిలో బీసీ ఓటమి పాలయ్యాడు. ఓడిపోగానే అందరిలా కుంగిపోకుండా.. ప్రజలతో కలిసి తిరగారు. టీడీపీ జెండాను మళ్లీ ఎగురవేసేందుకు తీవ్రంగా కష్టపడ్డారు. ఓ రకంగా మిగతా నియోజకవర్గాల నాయకుల్లో కూడా స్ఫూర్తి నింపారు. ఆయన కష్టపడే తత్వాన్ని చూసి బనగానపల్లె నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలే కాకుండా, మిగిలిన వారు కూడా బీసీ వెంట నడిచారు. దీంతో బనగానపల్లె నుంచి ఈసారి గెలిచేది బీసీయే అని, మెజారిటీ ఎంతన్నదే తేలాల్సి ఉందన్న అభిప్రాయం బలంగా వినిపించింది. ఇక గెలిచిన తర్వాత కూడా జిల్లా నుంచి మంత్రి వర్గంలో ఉండబోయేది బీసీ జనార్దన్‌రెడ్డి అన్నది కూడా అందరి నుంచి వినిపించిన అభిప్రాయం. బీసీ క్షేత్రస్థాయిలో పడిన కష్టానికి తోడు, టీడీపీ అధినేత చంద్రబాబుతో ఉన్న సాన్నిహిత్యంతో ప్రస్తుత ప్రభుత్వంలో మొదటిసారే మంత్రి వర్గ విస్తరణలో చోటు దక్కించుకున్నారు.

వీర విధేయతకు పట్టం..

ఎన్ఎండీ ఫరూక్.. టీడీపీకి వీర విధేయుడు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు. 1985 ఎన్నికల్లో తొలిసారిగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టిన ఎన్ఎండీఫరూక్‌కు అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు కేబినేట్‌లో చక్కెరశాఖ మంత్రిగా స్థానం దక్కించుకున్నారు. 2024 ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న భూమా బ్రహ్మానందరెడ్డిని కాదని టీడీపీ అధిష్ఠానం ఫరూఖ్‌కు టికెట్ కేటాయించింది. టికెట్ ప్రకటించగానే నియోజకవర్గంలో ఓ రకమైన భావన ఏర్పడింది. ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని కాదని ఫరూఖ్ గెలుస్తాడా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమయ్యాయి. అయితే టీడీపీ కేడర్ సమష్టిగా కృషి చేయడంతో పాటు మైనారిటీలతో పాటు, మిగిలిన వర్గాల్లో ఫరూక్‌కు ఉన్న మంచి పేరుతో శిల్పాపైన గెలిచారు. ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిపై 12,333 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ప్రస్తుత మంత్రివర్గ విస్తరణలో సీనియర్ మంత్రిగా నిలిచారు. ప్రస్తుత మంత్రివర్గంలో చోటు దక్కించుకోవటంతో పాటు ఐదోసారి మంత్రి పదవి దక్కించుకున్న నేతగా రికార్డు సృష్టించారు.



సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడంతో వెలుగోడులో టీడీపీ శ్రేణులు ఇలా భారీ ర్యాలీ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. - వెలుగోడు

కలెక్టరేట్‌లో ప్రత్యక్షప్రసారం

నంద్యాల కల్చరల్, జూన్ 12 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార వేడుకలను నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో లైవ్ ప్రోగ్రాంలో కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు, జేసీ, డీఆర్వో అధికారులు, ప్రజలు వీక్షించారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గన్నవరం వద్ద కేసరపల్లి ఐటి పార్క్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, మంత్రులుగా నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండీ ఫరూక్, బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఇందులో జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో పద్మజ, మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, నంద్యాల ఆర్డీఓ మల్లికార్జున్ రెడ్డి, కలెక్టరేట్‌లోని వివిధ కార్యాలయాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



సీఎం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న అధికారులు, ప్రజలు

రైతులకు అందుబాటులో కాంప్లెక్స్ ఎరువులు

కొత్తపల్లి, జూన్ 12: మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాల్లో రైతులకు సంబంధించిన కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయాధికారి మహేష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ముందస్తుగా ప్రారంభం కావడంతో ప్రభుత్వం గువ్వలకుంట్ల, నందికుంట, ముసలమడుగు గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాల్లో కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. గువ్వలకుంట్లలో డీఏపీ ఎరువులు 10 టన్నులు, నందికుంటలో 102626 రకం 10.35 టన్నులు, 2020013 రకం 0.85 టన్నులు, ముసలిమడుగులో డీఏపీ ఎరువులు 10 టన్నులు, 102626 రకం 1.45 టన్నుల ఎరువులు ఉన్నాయన్నారు. రైతులు ఎలాంటి దిగాలు చెందవద్దని ఏవో వెల్లడించారు.

రేపు కొత్తపల్లి మండల సమావేశం

కొత్తపల్లి, జూన్ 12: మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జవహర్‌బాబు తెలిపారు. బుధవారం ఎంపీడీవో మాట్లాడుతూ మండల అధ్యక్షురాలు కిచ్చన్నగారి కుసుమలత అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి నందికొట్కూరు నూతన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య హాజరవుతున్నట్లు చెప్పారు. కావున జడ్పీటీసీ, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధికారులు, మండల కోఆప్షన్ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు. అధికారులు గత మూడు నెలలుగా మండలంలో నిర్వహించిన మూడు నెలలకు సంబంధించిన నివేదికలతో హాజరు కావాలని కోరారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఆర్యవైశ్య ప్రముఖులు

వెలుగోడు, జూన్ 12: ఆర్యవైశ్యులు కేవలం వ్యాపారాలే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని వెలుగోడు ఆర్యవైశ్య ప్రముఖులు లక్ష్మీనారాయణ సుబ్రహ్మణ్యం, రవికుమార్, జనార్దన్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయ ఢంకా మోగించడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఆర్యవైశ్య యువనాయకుడు టీజీ భరత్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఆర్యవైశ్యులకు ఎంతో గర్వకారణమన్నారు. ఉమ్మడి కర్నూలు అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాగార్జున, రాము, భంకు శీను, సంజీవరాయుడు, మల్లి గోపాల్, తదితరులుపాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నంద్యాల ప్రముఖులు



మంత్రి ఫరూక్‌ను అభినందిస్తున్న నంద్యాల ప్రముఖులు

నంద్యాల కల్చరల్, జూన్ 12 : ఎన్ఎండీ ఫరూక్‌కు మంత్రిగా బుధవారం ప్రమాణస్వీకారం చేయడంతో పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. నంద్యాలకు చెందిన ప్రముఖులు 12వార్డు కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్‌లాల్, యోగా గురువు ఆనంద్‌గురూజీ, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్త,ఆర్యవైశ్య ప్రముఖులతో పాటు నంద్యాల కూరగాయల మార్కెట్ హోల్ సేల్ వ్యాపారి లక్కబోయిన ప్రసాద్ మంత్రిని కలిసి అభినందించారు.

ఆర్టీసీ ఉద్యోగులకు నగదు ప్రోత్సాహకాల పంపిణీ

ఆత్మకూరు, జూన్ 12: ఆత్మకూరు ఆర్టీసీ డిపో పరిధిలో గత మే నెలలో ఉత్తమంగా రాణించిన ఆర్టీసీ ఉద్యోగులకు బుధవారం ఆర్టీసీ ఉన్నతాధికారులు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. డిపో మేనేజర్ మహేంద్రుడు మాట్లాడుతూ.. మే-2024 నెలకు సంబంధించి కడప జోన్ పరిధిలో 85 శాతం ఓఆర్ సాధించి ఆత్మకూరు డిపోను రాష్ట్రంలో మూడో స్థానంలో, కడప జోన్ పరిధిలో ప్రథమ స్థానంలో నిలుపడమే కాకుండా ఇంధనాన్ని పొదుపు చేసి జిల్లాలోనే తమ డిపో కార్మికులు ప్రథమ స్థానంలో నిలిచిన ట్లు చెప్పారు. అందుకు గానూ కండక్టర్లు ఎన్.గోవిందయ్య, జీఆర్ఎల్ రెడ్డి, ఎంఎంబాషా, ఎస్.ముర్తుజాబి, ఎస్ఎన్ బాషా, కేఏస్ రావు, పీ.మహేశ్వరీ, జీసీ నాగమ్మలతో పాటు అత్యధిక కేఎంపీఎల్ సాధించి డ్రైవర్లు దర్గయ్య, ఎస్‌కే వలి, ఎంఎస్ నాయక్, బీఎండీ రఫీక్, పీఆర్‌సీ రెడ్డి, ఎం.కలిముల్లాలకు ప్రోత్సాహక బహుమతులతో పాటు ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. మిగతా ఉద్యోగులు వీరిని ఆదర్శంగా తీసుకుని ఆత్మకూరు ఆర్టీసీ డిపోను లాభాల బాటలో నడిపించాలని డీఎం మహేంద్రుడు విజ్ఞప్తి చేశారు.

రాధక్క మృతికి సంతాపం



రాధక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న సీపీఐ ఎంఎల్ నాయకులు

నందికొట్కూరు, జూన్ 12: నందికొట్కూరు మొట్టమొదటి ఎమ్మెల్యే చంద్రపుల్లారెడ్డి సతీమణి రాధక్క అలియాస్ అక్కినేని నిర్మల(86) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారని సీపీఐఎంఎల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వై. నరసింహులు తెలిపారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలోని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శివ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గోవిందు, కోశాధికారి తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

పాములపాడు, జూన్ 12 : మండలంలో పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఎంఈఓ సరోజినీదేవి తెలిపారు. బుధవారం పాములపాడులోని ఏఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్ని గ్రామాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, మోడల్‌స్కూల్, కస్తూర్బా పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ ప్రారంభించారు. ఎంఈవో మాట్లాడుతూ 1నుంచి 10వ తరగతి వరకు దాదాపు 85 శాతం వచ్చాయని, మిగతావి త్వరలో వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ సిబ్బంది నాయుడు, కరుణ, షంసుద్దీన్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పీఎం పోషణగా జగనన్న గోరుముద్ద పేరు

పాణ్యం, జూన్ 12 : పీఎం పోషణగా జగనన్న గోరుముద్ద పేరును ప్రభుత్వం మార్చినట్లు ఎంఈఓ కోటయ్య తెలిపారు. గురువారం ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీలో భాగంగా మండలంలోని పాఠశాలలకు బుధవారం స్కూల్ కిట్లు పంపిణీ చేసినట్లు ఎంఈఓ కోటయ్య తెలిపారు. జగనన్న కానుక పేరున వైసీపీ ప్రభుత్వ పంపిణీ చేస్తున్న ఈ కార్యక్రమానికి ప్రస్తుతం స్కూల్ కిట్ల పంపిణీగా పేరు మార్చారన్నారు. అలాగే జగనన్న గోరుముద్ద పేరును పీఎం పోషణగా ప్రభుత్వం మార్చిందన్నారు. మండలంలోని పది పాఠశాలలకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలు, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ2 సుబ్రహ్మణ్యం, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

పగిడ్యాల: ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను మంజూరు చేసినట్లు ఎంఈవో సుభాన్ తెలిపారు. మండలానికి 20వేల పాఠ్యపుస్తకాలు, 23వేల నోటు పుస్తకాలు వచ్చినట్లు తెలిపారు. గురువారం నుంచి పాఠశాలలకు అందజేస్తామని, రెండు రోజులలో అన్నీ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

పండుగలా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం



ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో ఎల్ఈడీ స్ర్కీన్ మీద చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని వీక్షిస్తున్న నందికొట్కూరు ప్రజలు



మహానంది మండలం గోపవరంలో టీడీపీ నాయకుల సంబరాలు



పాములపాడు మండలం ఇస్కాల గ్రామంలో..



వెలుగోడులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ నాయకులు

నందికొట్కూరు, జూన్ 12: గన్నవరం సమీపంలోని కేసరపల్లి వద్ద బుధవారం నారా చంద్రబాబునాయుడు ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో టీడీపీ నాయకులు, ప్రజలు సంబరాలు చేసుకున్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఎల్ఈడీ స్ర్కీన్లు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. నందికొట్కూరు పట్టణంలో మూడు చోట్ల బ్రహ్మంగారి దగ్గరఉన్న ఫంక్షన్ హాల్, మిడ్తూరు రోడ్డులోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్, ఎన్ఎస్ పంక్షన్ హాల్‌ల వద్ద ఎల్ఈడీ పొజెక్టర్ల ద్వారా మెప్మా ఆధ్వర్యంలో లైవ్‌ను ఏర్పాటు చేశారు. ఉదయం 11.27 గంటలకు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మంత్రులుగా ఉభయ జిల్లాలకు చెందిన బీసీ జనార్థన్‌రెడ్డి, ఎన్.ఎండీ ఫరూక్, టీజీ భరత్‌లు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఉభయ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తున్న సమయంలో ఎల్ఈడీల ముందున్న యువత ఈళలు వేస్తూ.. కేరింతలు కొట్టారు.

● గన్నవరం సమీపంలోని కేసరపల్లిలో జరుగుతున్న ముఖ్యమంత్రి, రాష్ట్ర

ఎల్ఈడీ టీవీల ద్వారా వీక్షించిన ప్రజలు

మంత్రుల ప్రమాణస్వీకార మహోత్సవంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పాల్గొన్నారు. అలాగే నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, టీడీపీ నాయకులు పలుచాని మహేశ్వరరెడ్డి, కౌన్సిలర్ జాకీర్, తెలుగుయువత నాయకుడు మద్దిలేటి పాల్గొన్నారు.

151టెంకాయల మొక్కుచెల్లించుకున్న టీడీపీ నాయకులు

నందికొట్కూరు: రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని నందికొట్కూరు పట్టణ టీడీపీ నాయకుడు బుక్కపురం మురళీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం సందర్భంగా నందికొట్కూరు పట్టణంలోని కోట ఆంజనేయస్వామి దేవాలయంలో టీడీపీ నాయకుడు బుక్కపురం మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో 151 టెంకాలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుణశేఖర్‌రెడ్డి, నాగేశ్వరరావు, శెట్టి విజయ కుమార్, శ్రీనివాసరెడ్డి, ఉండవెల్లి కాంతారెడ్డి, నారపురెడ్డి కాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాణ్యం : ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారాన్ని బుధవారం స్థానిక గ్రామ ప్రజలు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్ర్కీన్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఎంఈఓలు కోటయ్య, సుబ్రహ్మణ్యం, ఈఓఆర్డీ సులోచన, ఏపీవో విజయరాణి, టీడీపీ నాయకులు ఖాదర్‌బాషా, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

పాములపాడు: నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన సందర్భంగా మండలంలో తెలుగుతమ్ముళ్లు సంబరాలు నిర్వహించారు, బుధవారం ఇస్కాల గ్రామంలో టీడీపీ నాయకులు కలముల్లా, లింగస్వామిల ఆధ్వర్యంలో టీడీపీ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు అలాగే వేంపెంట గ్రామంలో లక్ష్మికాంతరెడ్డి, ఆదిరెడ్డి, క్రిష్ణరావుపేట గ్రామంలో జనార్ధన్, రామక్రిష్ణ, సన్ని, తుమ్మలూరు గ్రామంలో సత్యంరెడ్డి, శివరామయ్య, ఏసేపు, అలీసాహెబ్, ఇబ్రహీం, జూటూరు గ్రామంలో పూస లక్రిష్ణ తదితర గ్రామలలో స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు

గోస్పాడు : రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేసిన చంద్రబాబు నాయుడు నాల్గవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో పొదుపు మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం శ్రీ శక్తి భవనంలో ఎల్ఈడీ స్ర్కీన్‌లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడాన్ని వీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగ అనసూయ, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఏపీఎం రాంశేఖర్‌రెడ్డి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

గడివేముల చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారాన్ని తిలకించేందుకు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శివరామిరెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రజలు చంద్రబాబు ప్రమాణ స్వీకారం దృశ్యాలను తిలకించారు.

అంబరాన్నంటిన సంబరాలు

చంద్రబాబునాయుడు బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండలంలోని గడిగరేవుల గ్రామంలో టీడీపీ నాయకుడు కంది శ్రీనివాసులు గ్రామంలోని ఇంటింటికి కోళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వడ్డె జమ్ములు, పూల శ్రీనివాసులు, నాగరాజు, రవి, రామగోపాల్, జీఎన్ఆర్, కిట్టు, సుధాకర్, నవిన్ పాల్గొన్నారు.

మహానంది: చంద్రబాబునాయుడు ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో మహానంది మండలంలో టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. బుధవారం మండలంలోని గోపవరం గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ చింతం రాముడు, ఆధ్వర్యంలో టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అలాగే బుక్కాపురం గ్రామంలో టీడీపీ నాయకులు కంచెర్ల శివ, మారెడ్డి సుబ్రహ్మణ్యం, జగన్నాథం, మాజీ సర్పంచ్ గడ్డం హరిప్రసాద్, శేఖర్,శివలు ప్రధాన కూడలిలో టీడీపీ జెండాను ఆవిష్కరించారు. నందిపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు మహేశ్వరరెడ్డి, మహానంది మండల గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో బాణా సంచ కాల్చి, స్వీట్లు పంపిణీ చేసారు.

గోస్పాడు: రాష్ట్ర మంత్రివర్గంలో నంద్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎన్ఎండీ ఫరూక్‌కు చోటు దక్కడంతో మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ శ్రేణులు బాణా సంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. జిల్లెల్ల, యాళ్ళూరు, కానాలపల్లె, పసురుపాడు, జూలేపల్లె, ఒంటివెలగల, తేళ్ళపూరి, తదితర గ్రామాల్లో స్వీట్లు పంపిణీ చేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి మాట్లాడుతూ ఫరూక్‌కు మంత్రివర్గంలో చోటు దక్కడం సంతోషించదగ్గ విషయమన్నారు. జిల్లాను అన్నిరంగాలలో ముందుకు తీసుకెళ్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జిల్లెల్ల చంద్రశేఖర్‌రెడ్డి, గోవింద భూపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, తులసిరెడ్డి, సదాశివారెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించి ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బుధవారం విజయవాడలోని కేసరపల్లిలో ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారాన్ని స్థానిక ఎంఎం గార్డెన్ పంక్షన్ హాల్‌లో ఎల్ఈడీ స్ర్కీన్లపై ప్రదర్శించారు. ఈ ఏర్పాట్లను మున్సిపల్ అధికారుల దగ్గరుండి పర్యటించారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం టీడీపీ శ్రేణులు టపాసులు కాల్చి సంబ



సీఎం ప్రమాణస్వీకారమహోత్సవ ప్రాంగణంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



ఆత్మకూరులో సంబరాలు జరుపుకొంటున్న టీడీపీ శ్రేణులు



గడివేముల మండలం గడిగరేవుల కోళ్లను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు



గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలో సంబరాలు



పాణ్యం ఎంపీడీవో కార్యాలయంలో ఎల్ఈడీ స్ర్కీన్‌పై...



నందికొట్కూరులోని ఆంజనేయస్వామి దేవాలయం ముందు టెంకాయలు కొడుతున్న టీడీపీ నాయకుడు

రాలు జరుపుకొన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ కంచర్ల గోవిందరెడ్డి, టీడీపీ మండల, పట్టణాధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, వేణుగోపాల్, టీడీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు కలిముల్లా, టీడీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిరాజు మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనతో రాష్ట్రానికి ప్రయోజనం చేకూరనుందని వివరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రహీం, షాబుద్దీన్, గౌస్, వెంకటరావు తదితరులు ఉన్నారు.

వెలుగోడు: చంద్రబాబు నాయుడు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలోని టీడీపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. తెలుగు గంగ జలాశయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అక్కడి నుంచి పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ ప్రత్యేక పాటలకు యువత చిందులు తొక్కారు. అలాగే చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించేందుకు ఎంపీడీవో కార్యాలయంలో ప్ర త్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమాలలో మాజీ సర్పంచ్ కలాం ఖలీల్ అమీర్ హంజా, జాకీర్‌హుసేన్ మోమిన్ రసూల్, హుసేన్ పాల శంకరరెడ్డి, జనసేన నాయకులు షాలు బాషా, సయ్యద్, సర్వరాజ్ తదిరతులు పాల్గొన్నారు.


మలేరియాపై నిర్లక్ష్యం వద్దు



నల్లకాలువలో మురికి కాలువల్లో పిచికారి చేయిస్తున్న వైద్యాధికారి, వైద్య బృందం

ఆత్మకూరురూరల్, జూన్ 12: మలేరియాపై నిర్లక్ష్యం వద్దని, ఇంటి పరిసరాల్లో దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని వైద్యాధికారి పవన్‌కుమార్ సూచించారు. బుధవారం నల్లకాలువ గ్రామంలో మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా వైద్యసిబ్బంది గ్రామంలోని మురికి కాలువలు, రోడ్లపై నిలిచిన వర్షపు నీటిలో అబేట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. డాక్టర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. ప్రస్తుత వర్షాల నేపథ్యంలో జ్వరాలు, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు ప్రబలకుండా, కుంటలలో దోమలు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వైద్యాధికారి పర్యవేక్షణలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి జ్వరాలు సోకిన వారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది భాస్కర్ శారద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విత్తనశుద్ధి కేంద్రాల తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

నంద్యాల రూరల్, జూన్ 12: నంద్యాల మండలంలోని పెద్దకొట్టాల, అయ్యలూరు గ్రామాలలోని విత్తన శుద్ధి కేంద్రాలను జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పెద్దకొట్టాల గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. గ్రామ వ్యవసాయ సహాయకురాలు యొక్క సాంకేతికతను పరీక్షించారు. ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి విత్తన, ఎరువుల ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. బబ్బూరి, జైదీప్ విత్తనశుద్ధి కేంద్రాలను తనిఖీచేసి ఖచ్చితంగా పౌండేషన్, బ్రీడర్‌లను నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన రకాలను మాత్రమే మార్కెటింగ్ చేసుకోవాలని, కల్తీలేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీలో ఏడీఏ రాజశేఖర్, ఏఓ ప్రసాదరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

గోస్పాడు, జూన్ 12 : రాష్ట్రంలో కొత్తగా ఏర్పడుతున్న ప్రభుత్వం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయరావు అన్నారు. బుధవారం స్థానిక పీఆర్‌టీయు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జీవో నంబర్ 117ను రద్దు చేసి ఉన్నత పాఠశాలల్లో ఉన్న 3, 4, 5 తరగతులను ప్రాథమిక పాఠశాలలకు పంపాలని అన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని, బోధనకు ఆడ్డంకిగా ఉన్న అన్ని రకాల యాప్స్‌ను రద్దు చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు మ్యాన్‌వల్ పద్ధతిలో నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయు నాయకులు సుబ్బరాయుడు నాయక్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తొలగని జగన్ బొమ్మలు



గని సచివాలయంపై జగన్ బొమ్మ

గడివేముల, జూన్ 12 : సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీ సాధించి అధికారాన్ని చేపట్టింది. బుధవారం రోజు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటికీ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలపై మాజీ సీఎం జగన్ బొమ్మలు దర్శనమిస్తుండడంతో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి జగన్ బొమ్మలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నంద్యాల రూరల్, జూన్ 12 : నంద్యాల పట్టణ క్రాంతినగర్‌లోని 220 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ ద్వారా ఉన్న విద్యుత్ సరఫరా ప్రాంతాలలో గురు, శుక్రవారాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండవచ్చునని విద్యుత్ ఈఈ రమణారెడ్డి తెలిపారు. బుధవారం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. విద్యుత్ సరఫరాకు ప్రధాన కేంద్రమైన సోమయాజులపల్లె విద్యుత్ సబ్‌స్టేసన్‌లోని డబుల్ సర్క్యూట్ లైన్‌లో ఒక సర్క్యూట్ ఫీడర్‌కు మరమ్మతు పనులు చేపడుతున్నామన్నారు. అందువల్ల ఒకలైన్ ద్వారా మాత్రమే విద్యుత్ సరఫరా ఉంటుందని పేర్కొన్నారు. ఆయన వెంట ఏడీఈ సతీష్‌కుమార్ రెడ్డి, ఏఈలు రామయ్య, రవికుమార్ ఉన్నారు.

పెట్రోల్ బంకులో చోరీ

పాణ్యం, జూన్ 12 : మండలంలోని తమ్మరాజుపల్లె సమీపంలోని పెట్రోల్ బంకులో చోరీ జరిగినట్లు పాణ్యం ఎస్ఐ అశోక్ తెలిపారు. బుధవారం వేకువజామున గుర్తు తెలియని కొందరు వ్యక్తులు పెట్రోల్ కోసం వచ్చి బంకులోని టేబుల్‌లో నగదును ఎత్తుకెళ్లారని పెట్రోల్ బంకు నిర్వాహకులు ఫిర్యాదు చేశారన్నారు. చోరీ సమయంలో బంకు సిబ్బంది టేబుల్ వద్ద నిద్రిస్తుండగా చోరీ జరిగిందన్నారు. సీసీ పుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

మహానందిలో భజన



మహానంది ఆలయంలో భజన నిర్వహిస్తున్న బృందం

మహానంది, జూన్ 12: మహానంది క్షేత్రంలో బుధవారం ఏకధాటిగా 6 గంటల పాటు పరమ శివుడిపై భజనను నిర్వహించారు. పల్నాడు జిల్లా పుట్టకోట గ్రామానికి చెందిన వీరభద్ర భజన బృందానికి చెందిన 20 మంది మహానంది ప్రధాన ఆలయం ముందు భాగంలో భజన గురువు కాకాణి వెంకయ్య ఆధ్వర్యంలో శివుడిపై కీర్తనలు ఆలపిస్తూ భజనలను చేశారు. వీరికి మహానంది దేవస్థానానికి చెందిన భజన గురువు రామన్నగౌడ్ సహకారం అందించారు.

గాజులపల్లి ఆర్ఎస్‌లో బడిబాటపై ర్యాలీ



మహానంది,జూన్ 12: మహానంది మండలం గాజులపల్లి ఆర్ఎస్‌లో బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకురాలు జ్యోతీ ఉషారాణి ఆధ్వర్యంలో చిన్నారులతో పాటు తల్లితండ్రులతో గ్రామంలో బడిబాటపై ర్యాలీ జరిపారు. మూడు సంవత్సరాలు దాటిన ప్రతి చిన్నారిని అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని ఆమె అన్నారు.

చెట్టుపై నుంచి పడి వ్యక్తికి గాయాలు

మహానంది,జూన్ 12: జీవనోపాధిలో భాగంగా వంట చెరకు సేకరణ కోసం నల్లమల అడవిలోకి వెళ్లిన గిరిజనుడు నిమ్మల గురప్ప అనే వ్యక్తి ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కిందపడి గాయపడ్డాడు. బుధవారం గాజులపల్లి ఆర్ఎస్ గ్రామంలోని చెంచుకాలనీకి చెందిన గురప్ప సమీపంలోని నల్లమల అడవిలోకి వంట చెరకు సేకరించేందుకు వెళ్లి చెట్టు మీద నుంచి కింద పడి గాయపడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స నిమిత్తం గురప్పను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



సభా వేదిక వద్ద కోలాహలం





వేదిక ముందు నందమూరి, నారా కుటుంబ సభ్యులతో హీరో రామ్‌చరణ్

చంద్రబాబు అనే నేను..

ప్రభంజనమై మేమూ..

కేసరపల్లిలో ఘనంగా టీడీపీ కూటమి మహా పట్టాభిషేకం

ప్రజాతీర్పునకు పట్టాభిషేకమైంది. జనం ప్రభంజనమై పండుగలా కదిలింది. అభిమాన కోలాహలం నడుమ కేసరపల్లి జయకేతనమై ఎగరగా, గన్నవరం జనవరమై జేజేలు పలికింది. 'నారా చంద్రబాబు నాయుడు అను నేను..' అనే మాటతో అభిమాన సంబరాలు అంబరాన్నంటాయి. కేసరపల్లిలో బుధవారం ఉదయం జరిగిన టీడీపీ కూటమి ప్రమాణస్వీకార మహోత్సవానికి అతిరథ మహారథులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సినీ ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి

బస్సెక్కిన అభిమానం









చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండగా నందమూరి రామకృష్ణ భావోద్వేగం, బాలకృష్ణ, భువనేశ్వరి అనురాగం, సభావేదిక వద్ద నాగలితో ఓ రైతు ప్రదర్శన



వేదికపై బాలకృష్ణ, రజనీకాంత్ దంపతులు, చిరంజీవి



జనసేన, టీడీపీ, బీజేపీ స్టిక్కరింగ్ స్కూటర్లపై వినూత్నంగా..

బడికి వేళాయే...



- సమస్యల మధ్య పాఠశాలలు ప్రారంభం
- ఉపాధ్యాయులు, తరగతి గదుల కొరత
- అసంపూర్తి నిర్మాణాలతో విద్యార్థుల అవస్థలు
- నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం

కర్నూలు(ఎడ్యుకేషన్), జూన్ 12: బడి గంట మోగనుంది. వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు గురువారం ఆరంభం కానున్నాయి. సెలవుల్లో ఆటపాటలతో గడిపిన విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి సిద్ధమయ్యారు. కానీ పాఠశాలలో అనేక సమస్యలు, అసౌకర్యాలు ఉన్నాయి. పెద్దపాడు బాలికల పాఠశాల, కర్నూలు ఎస్‌ఏపీ క్యాంపు పాఠశాలల్లో నిర్మిస్తున్న అదనపు గదులు మధ్యలోనే ఆగిపోయాయి. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉంది. ఉచిత పాఠ్యపుస్తకాలు ఇంకా పాఠశాలలకు చేరలేదు. కర్నూలు జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మొత్తం 2,251 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 4,38,027 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 1193, ప్రాథమికోన్నత పాఠశాలలు 537, ఉన్నత పాఠశాలలు 521 ఉన్నాయి. అలాగే 738 ప్రైవేటు పాఠశాలల్లో 1,45,112 మంది చదువుకుంటున్నారు. జిల్లాలో ప్రభుత్వ అన్ని యాజమాన్య పాఠశాలలు 1472 ఉన్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 972, ప్రాథమికోన్నత పాఠశాలలు 181, ఉన్నత పాఠశాలలు 319 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 2,90,641 మంది 1 నుంచి 10వ తరగతి వరకు చదువుకుంటున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 7947 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు.

అర్ధాంతరంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులు:

నాడు-నేడు రెండో విడతలో ఉమ్మడి జిల్లాలో 2,074 పాఠశాలల్లో రూ.552 కోట్లను కేటాయించారు. అదనపు తరగతి గదుల పనుల నిర్మాణ



కర్నూలు ఎస్‌ఏపీ క్యాంప హై స్కూల్‌లో బేసిమట్టం వద్దే ఆగిపోయిన అదనపు తరగతి గదుల భవనాలు

పనులు, పాఠశాలలో తాగునీరు ఆర్వో ప్లాంటు, మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్, విద్యుత్ సౌకర్యం, మైనర్ రిపేర్లు, గ్రీన్ బోర్డ్స్ అమర్చడం, రంగులు వేయడం వంటి పనులు చేపట్టారు. నిధుల కొరత కారణంగా అదనపు తరగతి గదుల పనులు నిలిచిపోయాయి. చాలా పాఠశాలల్లో విద్యార్థుల నిష్పత్తికి తగ్గట్లుగా తరగతుల గదులు లేవు. జిల్లాలో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి ప్రకారం ఇంకా 3వేలకు పైగా ఉపాధ్యాయులు అవసరం ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు వివరిస్తున్నారు. ముఖ్యంగా ఆదోని డివిజన్‌లో ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉంది.

వేసవి సెలవుల అనంతరం గురువారం పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యా యులను డీఈఓ శామ్యూల్ ఆదేశించారు. మరుగుదొడ్లు, వంట గదులు, తరగతి గదులు శుభ్రం చేయించాలని ఆదేశించారు.



కేక్ కట్ చేస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్

అభివృద్ధి మార్గదర్శకుడు చంద్రబాబు

నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, జూన్ 12: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే మార్గదర్శకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు అని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం ఓర్వకల్లు మండలంలోని హుశేనాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. కళాకారులు పాడిన ఎన్టీఆర్ పాటలు, టీడీపీ గీతాలు హోరెత్తించాయి. మల్లెల రాజశేఖర్, ఆయన సతీమణి మల్లెల జ్యోతిలు కేక్ కట్ చేశారు. అనంతరం మల్లెల రాజశేఖర్ దంపతులను, మండల సమాఖ్య గౌరవ సలహాదారు విజయభారతి మల్లెల దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాల్వబుగ్గ మాజీ చైర్మన్ చంద్రపెద్ద స్వామి, ముస్లిం మైనార్టీ నాయకుడు మహబూబ్‌బాషా, కాపు సంఘం నాయకులు కేవీ మధు, టీడీపీ తెలుగు యువత మండల అధ్యక్షుడు రాము, మండల కన్వీనర్ గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని వీక్షిస్తున్న టీడీపీ నాయకులు, ప్రజలు

సత్వర న్యాయం అందించిన లోక్ అదాలత్

కర్నూలు(లీగల్), జూన్ 12: ఫైనాన్స్ కంపెనీ కేసులో నష్టపోయిన బాధితుడికి మంగళవారం సత్వర న్యాయ సహాయాన్ని అందించినట్లు శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షుడు ఎం.వెంకట హరినాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు జిల్లాకు చెందిన ఫిర్యాది షేక్ షకీర్ తన లారీని మహావీర్ ఫైనాన్స్ అనే మరో కంపెనీకి హామీగా పెట్టి రూ.4 లక్షల రుణం తీసుకున్నాడు. అయితే.. ఆ రూ.4 లక్షల మొత్తాన్ని మహావీర్ ఫైనాన్స్ కంపెనీ నేరుగా శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీకి బదిలీ చేసింది. దీంతో తనకు రావాల్సిన బ్యాలెన్స్ మొత్తం రూ.1,88,975 వాపసు చేయాలని బాధితుడు శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీకి కోరారు. అయితే ఆ కంపెనీ స్పందించకపోవడంతో బాధితుడు శాశ్వత లోక్ అదాలత్‌ను ఆశ్రయించాడు. దీంతో శాశ్వత లోక్ అదాలత్ ఇరు పార్టీలతో చర్చించి ఇద్దరికీ ఆమోద యోగ్యంగా కేసును పరిష్కరించింది.

వ్యవసాయ మార్కెట్ కమిటి, ఎమ్మిగనూరు

టెండర్ ప్రకటన

వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఎమ్మిగనూరు 23.99 ఎకరాల విస్తీర్ణము గలదు, సదరు మార్కెట్ యార్డు నందలి కూరగాయల వ్యాపారము జరుగు స్థలం నందు మరియు మిగిలిన మార్కెట్ యార్డు నందు ప్రతి రోజు చెత్త చెదారమును శుభ్రపరుచుట, డ్రైనేజీలను శుభ్రపరుచుటకు మరియు ప్రోగు చేసిన చెత్తచెదారమును ట్రాక్టర్ ద్వారా బయటకు తరలించుటకు ప్రస్తుతము అమలులో ఉన్న నియమనిబంధనల మేరకు ఒక సంవత్సరము పాటు టెండర్ పిలుచుటకు టెండర్ షెడ్యులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎమ్మిగనూరు నందు తేది: 13.06.2024 నుండి తేది: 18.06.2024 సాయంత్రము 5.00 గంటల వరకు ఇవ్వబడును. మరియు టెండర్లు తేది:19.06.2024 సాయంత్రము 5.00 గంటల వరకు స్వీకరించబడును. మరుసటి రోజు అనగా తేది: 20.06.2024 న మధ్యాహ్నం 3:00 గంటలకు సంతకము చేసిన టెండర్ దారుని సమక్షములో వారి అనుమతి తో టెండర్ తెరువబడును. మిగతా వివరములు కార్యాలయపు పనివేలల యందు సిబ్బందిని కలిసి తెలుసుకోనవలసినదిగా తెలియజేయడమైనది.

వ. నెం.	చేయవలసిన పని	టెండర్‌దారుని ధరావత్తు సొమ్ము రూ. లలో	టెండరు షెడ్యులు రూ. లలో
1	వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఎమ్మిగనూరు 23.99 ఎకరాల విస్తీర్ణము గలదు, సదరు మార్కెట్ యార్డు నందలి కూరగాయల వ్యాపారము జరుగు స్థలం నందు మరియు మిగిలిన మార్కెట్ యార్డు నందు ప్రతి రోజు చెత్త చెదారమును శుభ్రపరుచుట, డ్రైనేజీలను శుభ్రపరుచుట మరియు ప్రోగు చేసిన చెత్త చెదారమును ట్రాక్టర్ ద్వారా బయటకు తరలించుటకు ప్రస్తుతము అమలులో ఉన్న నియమనిబంధనల మేరకు ఒక సంవత్సరము పాటు టెండర్ పిలుచుటకు.	రూ.50,000/-లు	రూ.500/-లు

గమనిక: టెండర్ వాయిదా వేయుటకు గాను లేదా రద్దు పరుచుటకు గాను పర్సన్-ఇన్-ఛార్జ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఎమ్మిగనూరు వారికి అధికారము కలదు.

శ్రీ బి. శ్రీకాంత్ రెడ్డి, పర్సన్-ఇన్-ఛార్జ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఎమ్మిగనూరు

శ్రీమతి పి.పద్మావతి, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఎమ్మిగనూరు

ఆంధ్రజ్యోతి చిన్న ప్రకటన - పెద్ద స్పందన CLASSIFIEDS

అర్జెంట్‌గా కావలెను

నంద్యాల జిల్లా, బనగానపల్లె, నెహ్రూ హైస్కూల్ నందు ప్రైమరీ, మిడిల్, హైస్కూల్ సెక్షన్లలో పనిచేయుటకు హిందీ టీచర్లు, పీఈటీలు, హాస్టల్ వార్డెన్లు, కేర్ టేకర్లు కావలెను. సంప్ర.: 63020 26495, 94402 32715, 94410 56875.

AJL-186316

CHANGE OF NAME

I, ABDULLAH BASHA (Old Name) R/o. H.No:24-84/B, Gani gali, Kurnool dist, AP., have changed my name as SHAIK ABDULLA BASHA (New Name) S/o.ABDUL RASHEED

AJL-KNL

CHANGE OF NAME

I, BABIREDDY SUDARSAN REDDY (Old Name) R/o.H.No:43-262-2-2, Narasingarao Peta, Kurnool dist, AP., have changed my name as BABIREDDY SUDARSHAN REDDY (New Name) S/o.BABIREDDY VENKATA SEBBAREDDY

AJL-KNL

CHANGE OF NAME

I, HALAHARVI NEELAVATHAMMA (Old Name) R/o.H.No:76-97-447-6, Nagendra Nagar, Kurnool dist, AP., have changed my name as HALAHARVI NEELAVATHI (New Name) W/o.HALAHARVI GOVINDA REDDY

AJL-KNL

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647

AJA- 189256

FOR ADVERTISEMENTS CONTACT. Cell: 99854 11369

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

అవినీతికి ఆస్కారం లేదు

- బీసీ వెల్ఫేర్ శాఖపై ఆరోపణలు అవాస్తవం
- జిల్లా బీసీ సంక్షేమ అధికారి పి. వెంకటలక్ష్మి

కర్నూలు(కలెక్టరేట్), జూన్ 12: జిల్లా బీసీ సంక్షేమశాఖలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని జిల్లా బీసీ సంక్షేమ అధికారి పి. వెంకటలక్ష్మి వెల్లడించారు. ఇటీవలి కాలంలో తమ శాఖపై వస్తున్న ఆరోపణలపై ఆమె స్పందించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ... జిల్లా బీసీ సంక్షేమ శాఖలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఉద్యోగులను తాను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. తాను విధుల్లో చేరినప్పటి నుంచి నిజాయితీగా స్వతంత్రంగా విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాను ప్రతిరోజు వసతిగృహాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు వారి ప్రగతికి కృషి చేస్తున్నానని తెలిపారు. తన పనితీరు ఆధారంగా మాత్రమే కలెక్టర్లు, ట్రైబల్ వెల్ఫేర్ బీసీ కార్పొరేషన్ ఏసీడీసీ ఇన్‌చార్జిలుగా నియమించారని తెలియజేశారు. మూడేళ్లుగా అంగన్‌వాడీ నియామకాలే జరగలేదని, అలాంటప్పుడు అందులో అక్రమాలు ఎలా చోటు చేసుకుంటాయన్నారు. అదేవిధంగా హాస్టల్ వార్డెన్ల బదిలీలు, ఇన్‌చార్జిలుగా నియామకం కలెక్టర్ ఆదేశాలలో నిబంధనల మేరకే జరిగాయన్నారు. విధి నిర్వహణలో కఠినంగా ఉండటంతో మహిళా అధికారి అన్న విచక్షణ కూడా లేకుండా తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నారన్నారు. డిపార్ట్‌మెంట్‌లోని కొందరు వార్డెన్లు యూనియన్ నాయకులతో కలసి శాఖపై ఆరోపణలు చేయిస్తున్నారన్నారు. అసత్య ఆరోపణలతో పాటు, శాఖాపరంగా విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 285/2015/డి1 | ఎమ్మిగనూరు పురపాలక సంఘం, తేదీ : 12.06.2024

ఎమ్మిగనూరు పురపాలక సంఘం పరిధిలో ఎ బ్లాక్ నందు కాల పరిమితి ముగిసినందున షాపు నెం.ఎ-26, (కౌన్సిల్ తీర్మానం నెం.376, తేదీ : 06.03.2024 ఆమోదించిన మేరకు) మరియు ఎ-28 హెచ్-16 షాపు రూముల లీజుదారులు బకాయి చెల్లించనందున షాపు రూములను లీజు రద్దు పరచడమైనది. (కౌన్సిల్ తీర్మానం నెం.376, తేదీ : 06.03.2024 ఆమోదించిన మేరకు) మరియు ఎ-29 షాపు లీజు దారుదు ఆర్థిక ఇబ్బందులు వున్నందున షాపును నిర్వహించలేకపోవుచున్నానని అర్జీ మేరకు షాపును రద్దు పరచడమైనది. (కౌన్సిల్ తీర్మానం నెం.376, తేదీ : 06.03.2024 ఆమోదించిన మేరకు) షాపు రూము నెం.సి-23 మరియు ఎఫ్-10 షాపు లీజుదారులు తమ వ్యక్తిగత కారణాల వలన షాపు లీజు కాలమును రద్దు చేయవలసినదిగా కోరిన మేరకు ఈ విషయమై సదరు షాపు లీజు కాలమును రద్దు పరుస్తూ తిరిగి వేలము వేయుటకు గాను 3 సంవత్సరములు కాలమునకు తిరిగి చెల్లించని డిపాజిట్ (గుడ్ విల్) వేలము ద్వారా లీజుకిచ్చుటకు గాను మరియు 2024-2025 సం.నకుగాను వారపు మార్కెట్ బహిరంగ వేలం నిర్వహించుటకు గాను ఎమ్మిగనూరు పురపాలక సంఘము ఫిబ్రవరి 2016 కర్నూలు జిల్లా గెజెట్ నెం.3 నందలి షరతులు మరియు ప్రత్యేక షరతులు అనుసరించి తేదీ : 19.06.2024 ఉదయం 11.00 గంటలకు మునిసిపల్ ఆఫీసు నందు కమీషనరు గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగలకు సంబంధించిన వారు కుల ధృవీకరణ పత్రములను సమర్పించవలెను. మరియు ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును. మునిసిపల్ యాక్ట్ అనుసరించి ఆదాయ మరియు వ్యయ క్రమబద్ధీకరణ నియమావళి-1968 నందు రూలు నెం.12ఎ ప్రకారం గుడ్‌విల్ మొత్తములను చూపడమైనది.

వ. నెం. షాపు రూములు / మార్కెట్ వివరములు	కొలతలు మీటర్లలో	ఫిక్స్‌డ్ నెలసరి అద్దె (రూ.లలో)	గుడ్‌విల్ ప్రారంభ మొత్తము (రూ.లలో)	డిపాజిట్ రూ.లలో	బ్యాంకు గ్యారెంటీ రూ.లలో
1. సోమప్ప సర్కిల్ ఎ-బ్లాక్ షాపు నెం.ఎ-26	20.60x12.40	3333/-	1,00,000/-	50,000/-	1,00,000/-
2. సోమప్ప సర్కిల్ ఎ-బ్లాక్ షాపు నెం.ఎ-28 (ఎస్సీ రిజర్వుడ్)	20.60x12.40	3333/-	-	50,000/-	-
3. సోమప్ప సర్కిల్ ఎ-బ్లాక్ షాపు నెం.ఎ-29 (ఎస్టీ రిజర్వుడ్)	20.60x12.40	3333/-	-	50,000/-	-
4. సోమప్ప సర్కిల్ సి-బ్లాక్ షాపు నెం.సి-23	20.20x12.20	23466/-	1,00,000/-	50,000/-	1,00,000/-
5. ఇండోర్ స్టేడియం నందు హెచ్-బ్లాక్ షాపు నెంబర్ హెచ్-16	13.60x15.90	4464/-	1,00,000/-	50,000/-	1,00,000/-
6. వార్డెక్ విగ్రహం ఎదురుగా ఎఫ్-బ్లాక్ షాపు నెంబర్ ఎఫ్-10	20.20x12.20	10666/-	2,00,000/-	50,000/-	1,00,000/-
7. వారపు మార్కెట్టు 3,46,500/-				ధరవాత్తు మొత్తం రూ.	

సం/- కమీషనరు, ఎమ్మిగనూరు పురపాలక సంఘము

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

హోరాహోరీగా ఎడ్ల బండి పోటీలు

చాగలమర్రి, జూన్ 12: చాగలమర్రిలో దస్తగిరిస్వామి ఉరుసు సందర్భంగా ఒంటెద్దు బండి పందెం హోరాహోరీగా సాగింది. పోటీలను టీడీపీ నాయకులు అన్సర్‌బాషా, మౌలాలి ప్రారంభించారు.

కుండపోత వర్షం

రుద్రవరం/డోన్‌రూరల్, జూన్ 12: మండలంలో బుధవారం కుండపోత వర్షం కురిసింది. 60.4 ఎంఎంగా వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. డోన్ మండలంలో కూడా వర్షం కురిసింది.











బీసీకి మంత్రి పదవిపై సంబరాలు



రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి, బనగానపల్లెలో సంబరాలు జరుపుకుంటున్న బీసీ ఇందిరమ్మ, టీడీపీ శ్రేణులు

బనగానపల్లె, జూన్ 12: బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డికి రాష్ట్ర కేబినేట్ మంత్రి పదవి రావడంతో బుధవారం వాడవాడలా టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బనగానపల్లె పట్టణంలో బీసీ సతీమణి ఇందిరమ్మ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అలాగే మండలంలోని పలుకూరు, పసుపుల తదితర గ్రామాల్లో సంబరాలు మిన్నంటాయి. టీడీపీ నాయకులు అల్తాఫ్‌హుసేన్, సలాం, పూలకలాం, భూషన్న, ఖైరాత్‌అలీ, వల్లపు శంకర్, బాలనాయుడు, షేక్షావలి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి వచ్చి బీసీ ఇందిరమ్మ, బీసీ రాజారెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

- బీసీ జనార్దన్‌రెడ్డికి మంత్రిపదవి వరించిన సందర్భంగా విజయవాడలోని డివి మెనార్ హోటల్‌లో బుధవారం టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు అహమ్మద్‌హుసేన్, నియాజ్ తదితరులు కేక్ కట్ చేసి బీసీకి తినిపించారు. కార్యక్రమంలో రఫీ, జాఫర్‌హుసేన్, మేస్త్రీ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.
- బీసీ జనార్దన్‌రెడ్డికి మంత్రి పదవి వరించిన సందర్భంగా విజయవాడలో డోన్ టీడీపీ నాయకుడు ధర్మవరం సుబ్బారెడ్డి, టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు టంగుటూరు శ్రీనయ్య ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో లాయర్ నాగేంద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఖాదర్, రఘు, చంద్ర పాల్గొన్నారు.

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డికి అభినందన

బీసీ జనార్దన్‌రెడ్డికి మంత్రిపదవి వరించిన సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్‌రెడ్డిని టీడీపీ నాయకులు బుధవారం అభినందించారు. చంద్రశేఖర్‌రెడ్డి ఇంటి వద్ద కేక్ కట్ చేశారు.

కోవెలకుంట్ల: రాష్ట్ర మంత్రిగా బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దనరెడ్డి బుధవారం ప్రమాణ స్వీకారం చేయడంతో కోవెలకుంట్ల మండలంలోని పలు గ్రామాల్లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వెల్లటూరు గ్రామంలో టీడీపీ నాయకుడు ధనుంజయుడు కార్యకర్తలతో కలిసి శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కోవెలకుంట్ల మండల టీడీపీ అధ్యక్షుడు అమడాల మద్దిలేటి, బనగానపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు హోటల్ శ్రీరుచి మద్దిలేటి ఆధ్వర్యంలో అమడాలలో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. బిజినవేములలో గజ్జల హుసేనయ్య, పెద్దహుసేనయ్య, రాధాక్రిష్ణమూర్తి, సుబ్బరాయుడు, షరీఫ్‌ల తోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి బాణసంచా పేల్చి పెద్దమ్మకు పూజలు చేశారు. మనోహర్‌యాదవ్, ప్రసాదరెడ్డి, తిమ్మరాజు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల రూరల్: బీసీ జనార్దన్‌రెడ్డికి మంత్రి పదవి రావడంతో మండలంలోని గ్రామాల్లో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కొలిమిగుండ్లలో టీడీపీ నాయకులు గూడూరు నాగేశ్వరరెడ్డి, గూలి నాగేశ్వరరెడ్డి, ఉలువల నరసింహుడు, అందె రాము, కొప్పుల శివ, కొప్పుల మధు శేఖర్, తలారి చంద్రశేఖర్, బొట్టుస్వామి, బేకరీ వెంకటేష్, గూడూరు శివరామిరెడ్డి బాణసంచా కాల్చుతూ, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కల్వటాలలో కామిని క్రిష్ణరంగారెడ్డి, భాస్కరరెడ్డి, మదనంతపురం గ్రామంలో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నంద్యాల ప్రసాద్ ఆధ్వర్యంలో బీసీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

అవుకు: బీసీ జనార్దన్ రెడ్డిని మంత్రి పదవి వరించడంతో అవుకు పట్టణంలోని టీడీపీ కార్యాలయానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయ భాస్కర్‌రెడ్డి, టీడీపీ అవుకు మండల అధ్యక్షుడు ఉగ్రసేనా రెడ్డి, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్, బత్తిన మద్దిలేటి గౌడ్, దంతెల రమణ, తిక్కన్న, కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, వంగల పరమేశ్వర రెడ్డి, మొట్ల మనోహర్ రెడ్డి చేరుకొని టీడీపీ కార్యకర్తలతో కలిసి అవుకు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సర్కిల్లో బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో అవుకు మండల క్లస్టర్ ఇన్‌చార్జి అరుణ్ కుమార్ నాయక్, వెంకట రాయుడు నాయక్, ఓబయ్య పాల్గొన్నారు.

- బీసికి మంత్రి పదవి రావడంపై టీడీపీ సీనియర్ నాయకుడు ఐవీ పక్కీర్‌రెడ్డి, ఉగ్రసేనారెడ్డి, వెంకటరమణానాయక్, చల్లా విజయభాస్కర్‌రెడ్డి, బత్తిన మద్దిలేటిగౌడ్, గూడాల ప్రతాప్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, దంతెల రమణ, తిక్కన్న, ఆకుల నాగిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వెంకటరమణనాయక్ ఇంటి వద్ద బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు తిరుమలనాయక్, వెంకటరాముడు నాయక్, ప్రతాప్, కిట్టు, హైదర్‌బాషా, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంజామల: బీసీ జనార్దన్ రెడ్డికి మంత్రి పదవి రావడంతో మండల కేంద్రమైన సంజామల టీడీపీ కార్యాలయంలో బుధవారం మండల టీడీపీ ఇన్‌చార్జి బత్తుల వెంకటప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట బాణాసంచా పేల్చి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు మల్కీంహుసేన్, మద్దిలేటి, తోట శ్రీనివాస రెడ్డి, రాజారెడ్డి, రఘురామయ్య, రవి, చంద్రశేఖర్, రామకృష్ణ పాల్గొన్నారు.

బేతంచెర్ల: బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం కల్పించడంతో బీసీ జనార్దన్ రెడ్డిని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మురళీకృష్ణగౌడు, పట్టణ టీడీపీ బీసీ నాయకుడు లోకేశ్ గౌడు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలోని కేసరపల్లిలో జరిగిన చంద్రబాబు, మంత్రుల ప్రమాణ స్వీకారానికి బేతంచెర్ల మండల టీడీపీ కన్వీనర్ ఎల్ల నాగయ్య, నాయకులు చంద్రశేఖర్, సుధాకర్, తిరుమలేష్ చౌదరి, వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

మంత్రి బీసీని కలిసిన సుబ్బారెడ్డి

డోన్: బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి రాష్ట్ర మంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేయడంతో అయనను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మురళీకృష్ణగౌడు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు సమక్షంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత బీసీ జనార్దన్ రెడ్డిని కలిసి వారు అభినందనలు తెలిపారు.

- చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మురళీకృష్ణగౌడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వలసల రామక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రజా వైద్యశాల మల్లికార్జున, గోవిందరెడ్డి, రాము గౌడు, బీజేపీ నాయకులు వడ్డె మహారాజ్ పాల్గొన్నారు. పట్టణంలోని షాదీఖానాలో మున్సిపల్ కమిషనర్ జయరాం ఆధ్వర్యంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎల్ఈడీ స్కీన్‌ను ఏర్పాటు చేశారు. మహిళలు పాల్గొని చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారాన్ని వీక్షించారు.
- పట్టణంలోని ఎంఎస్ఆర్ కార్యాలయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు సీఎం శ్రీనివాసులు, ధర్మవరం చిన్న నాగిరెడ్డి, ధర్మవరం గౌతమ్ రెడ్డిల ఆధ్వర్యంలో కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు.

డోన్(రూరల్): జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని జనసైనికులు డోన్‌లో సంబరాలు చేసుకున్నారు. జనసేన నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గడ్డం బ్రహ్మం ఆధ్వర్యంలో పాతబస్టాండు గాంధీ విగ్రహం వద్ద బాణా సంచాను కాల్చి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసైనికులు పుల్లయ్య, మధు నాయుడు, మౌలాలి, జగదీష్, వెంకటేశ్, మల్లి, పీఎస్‌పీకే ప్రసాద్, జయచంద్ర చాంద్‌బాషా, వీరయ్య, పవన్, వసంత్‌గౌడు, మద్దిలేటి, బీజేపీ నాయకులు వడ్డె మహారాజ్, టీడీపీ నాయకుడు పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

చాగలమర్రి: రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌బాషా, బీసీ సెల్ నంద్యాల స్పోక్‌పర్సన్ సల్లానాగరాజు అన్నారు. బుధవారం చాగలమర్రి లోని టీడీపీ కార్యాలయం వద్ద బుధవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, రమేష్, మహబూబ్‌బాషా, ఓబులేసు, టైలర్‌బాషా, రఫిద్దీన్, చోటు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకార వీక్షణం

డోన్(రూరల్): పట్టణంలోని షాదీఖానాలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని ప్రజలు వీక్షించారు. బుధవారం డోన్ మున్సిపాల్టీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎల్ఈడీ స్కీన్‌పై చంద్రబాబుతోపాటు మంత్రుల ప్రమాణ స్వీకారాన్ని ప్రజలు వీక్షించారు. ఆర్డీవో మహేశ్వరరెడ్డి, కమిషనర్ జయరాం, రూరల్ సీఐ అబ్రుద్ బాషా, ఎంపీడీవో శ్రీనివాసులు, హరికిషణ్ పాల్గొన్నారు.

ప్యాపిలి: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో అధికారులు ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని ప్రజలు వీక్షించారు.

బేతంచెర్ల: చంద్రబాబుతోపాటు మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రజలు తిలకించేందుకు బేతంచెర్ల నగర పంచాయతీ కమిషనర్ రమేష్‌బాబు, ఎంపీడీవో హరిప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తబస్టాండు ప్రాంగణంలో ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. అలాగే బలపాలిపల్లె గ్రామంలో టీడీపీ కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

అవుకు: అవుకు పట్టణంలో వెలుగు కార్యాలయంలో ఎల్ఈడీ స్క్రీన్‌పై ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించే ఏర్పాట్లు అధికారులు చేశారు. ఎంపీడీవో మల్‌రెడ్డి, ఏపీఎం విజయ గోపాల్ , సీసీలు, మహిళలు పాల్గొన్నారు.

రుద్రవరం: చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ మిగిలిన మంత్రుల ప్రమాణ స్వీకారానికి రుద్రంరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టీవీ ద్వారా అధికారులు పొదుపు మహిళ లు వీక్షించారు. నాలుగోసారి ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడం సంతోషంగా ఉందని మహిళలు అన్నారు.

శిరివెళ్ల: టీడీపీ గెలుపుతో రాష్ట్రాభివృద్ధికి నాంది ఏర్పడిందని మాజీ జడ్పీటీసీ యామా గుర్రప్ప అన్నారు. సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని మండల ప్రజలు వీక్షించేందుకు వీలుగా శిరివెళ్లలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో భారీ ఎల్ఈడీ స్క్రీన్‌ను అధికారులు బుధవారం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో శిరివెళ్ల ఎంపీటీసీ-2 యామా శ్రీనివాసులు, 5వ వార్డు మెంబర్ తిరుమల రవి పాల్గొన్నారు.



మంత్రి బీసీని అభినందిస్తున్న ధర్మవరం సుబ్బారెడ్డి తదితరులు

రుద్రవరం: మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో బుధవారం టీడీపీ జెండా ఎగుర వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. నాలుగోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబుకు గ్రామం తరపున శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ నంద్యాల సుబ్బమ్మ, టీడీపీ నాయకులు నారాయణరెడ్డి, శంకర్‌రెడ్డి, శివారెడ్డి, వీరారెడ్డి, కుమ్మరి వెంకటసుబ్బయ్య, చిన్న నరసింహులు పాల్గొన్నారు.

దొర్నిపాడు: రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని మండల టీడీపీ సెక్రటరీ కొత్తపల్లి సురేంద్ర అన్నారు. మండలంలోని భాగ్యనగరంలో చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజలు వీక్షించారు.



మదనంతపురంలో బీసీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



కోవెలకుంట్ల: శివాలయంలో పూజలు చేస్తున్న టీడీపీ నాయకులు















